ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 11-03-2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ రోజు మారిషష్ చేరుకున్నారు.
2. నకిలీ ఓటరు ఐడి నంబర్ల జారీ, ఇతర అంశాలపై - ప్రతిపక్ష పార్టీల నిరసనతో రాజ్యసభ ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడి, తిరిగి సభ సమావేశమైంది.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి రెండు రోజుల పాటు పంజాబ్, కేంద్రపాలిత ప్రాంతం - చండీగఢ్‌లో పర్యటిస్తారు.
4. వైద్య ఉత్పత్తుల నియంత్రణ రంగంలో సహకారానికి భారత్, అర్మేనియాతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

------------------------------

**PM MAURITIUS ARRIVAL**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈరోజు మారిషస్ చేరుకున్నారు. మారిషస్ ప్రధానమంత్రి - నవీన్‌చంద్ర రామ్‌గులం విమానాశ్రయంలో మోదీకి ఘన స్వాగతం పలికారు. తనను విమానాశ్రయంలో ప్రత్యేకంగా స్వాగతించినందుకు మారిషస్ ప్రధానమంత్రి నవీన్‌చంద్ర రామ్‌గులంకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని సామాజిక మాధ్యమ పోస్ట్ లో మోదీ పేర్కొన్నారు. ఈ పర్యటన విలువైన స్నేహితుడితో సంభాషించడానికి, వివిధ రంగాలలో సహకారం కోసం కొత్త మార్గాలను అన్వేషించడానికి ఒక మంచి అవకాశమని మోదీ అన్నారు. మారిషష్ అధ్యక్షుడు ధరమ్ గోఖూల్, ప్రధానమంత్రి నవీన్‌చంద్ర రామ్‌గులంతో మోదీ ఈరోజు సమావేశం అవుతారు. అలాగే అక్కడి ప్రవాస భారతీయులతో ముచ్చటిస్తారు.

నరేంద్ర మోదీ తన రెండు రోజుల మారిషస్ పర్యటన సందర్భంగా భారత నిధులతో అక్కడ నిర్మించిన 20 కి పైగా మౌలిక సదుపాయల ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రేపు మారిషస్ జాతీయ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతారు.

**NSD**

--------------------------------

**RS-ADJOURN**

నకిలీ ఓటరు ఐడి నంబర్ల జారీ, ఇతర అంశాలపై - ప్రతిపక్ష పార్టీలు నిరసన వ్యక్తం చేయడంతో రాజ్యసభ ఈ మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడింది. ఉదయం సభ సమావేశమైనప్పుడు, డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నకిలీ ఓటరు ఐడి నంబర్ల జారీపై - ప్రతిపక్ష పార్టీలు ఇచ్చిన వాయిదా తీర్మానాలను తిరస్కరించారు. దీంతో ప్రతిపక్ష సభ్యులు సభలో గందరగోళం సృష్టించారు. డిప్యూటీ చైర్మన్ నిరసన వ్యక్తం చేస్తున్న సభ్యులను వారి స్థానాలకు వెళ్లి కూర్చోవాలని, సభను సజావుగా నిర్వహించడానికి సహకరించాలని కోరారు. జీరో అవర్ సమయంలో కూడా గందరగోళం కొనసాగడంతో హరివంశ్ - సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ ఈ మధ్యాహ్నం తిరిగి సమావేశమైంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయి సభలో మాట్లాడుతున్నారు. సభ ఈ మధ్యాహ్నం తిరిగి సమావేశమైనప్పుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సభలో మాట్లాడుతున్నారు.

**NSD**

--------------------------------

**ANNPURNA DEVI-CSW NEWYORK**

మహిళల సాధికారత పిల్లల సంరక్షణ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిబద్ధతతో ఉందని మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి - అన్నపూర్ణ దేవి పునరుద్ఘాటించారు. నిన్న న్యూయార్క్ లో జరిగిన ఐక్యరాజ్యసమితి మహిళా స్థితిగతుల కమిషన్ 69వ సమావేశంలో

ప్రసంగిస్తూ మంత్రి.. లింగ సమానత్వంపై భారత్ పురోగతిని వివరించారు, ఆందోళన కలిగించే 12 కీలక రంగాలను ప్రస్తావించారు. మహిళలు, పిల్లలకు ఆరోగ్యం, పోషకాహారం, విద్య, ఆర్థిక అవకాశాలను మెరుగుపరచడంలో గణనీయంగా దోహదపడిన ప్రధాన పథకాల ప్రభావాన్ని మంత్రి వివరించారు. ప్రతి స్త్రీ, బాలిక వారి హక్కులు పొందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో అన్ని ఐక్య రాజ్య సమితి సభ్య దేశాలు, అంతర్ ప్రభుత్వ సంస్థలు, ప్రైవేట్ రంగం, దాతలు, విద్యాసంస్థలు, పౌర సమాజం, మహిళా సంఘాలు, ఐక్య రాజ్య సమితి సంస్థలు పాల్గొన్నాయి.

**NSD**

--------------------------------

**బ్రేక్**

ఆకాశవాణి జాతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని తాజా వార్తల కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

-----------------

**PREZ-PUNJAB VISIT**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు నుండి రెండు రోజుల పాటు పంజాబ్, కేంద్రపాలిత ప్రాంతం - చండీగఢ్‌లో పర్యటిస్తారు. రాష్ట్రపతి ఈ సందర్భంగా భటిండాలోని పంజాబ్ సెంట్రల్ యూనివర్సిటీ, అఖిల భారత వైద్య విజ్ఞానాల సంస్థ AIIMS స్నాతకోత్సవాలకు హాజరవుతారు. రాష్ట్రపతితో పాటు పంజాబ్ గవర్నర్ గులాబ్ చంద్ కటారియా కూడా ఈ రెండు కార్యక్రమాల్లో పాల్గొంటారు. రేపు చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం 72వ స్నాతకోత్సవ వేడుకలకు రాష్ట్రపతి హాజరవుతారు.

**NSD**

--------------------------------

**AGRICULTURE-DATA**

2024-25 సంవత్సరానికి ప్రధాన వ్యవసాయ పంటల ఉత్పత్తికి సంబంధించిన రెండవ ముందస్తు అంచనాలను వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. ఖరీఫ్ ఆహార ధాన్యాల ఉత్పత్తి సుమారు వెయ్యి 664 లక్షల మెట్రిక్ టన్నులుగా అంచనా వేయగా, రబీ ఆహార ధాన్యాల ఉత్పత్తి వెయ్యి 645 లక్షల మెట్రిక్ టన్నులను మించి ఉంటుందని, ఖరీఫ్ బియ్యం ఉత్పత్తి వెయ్యి 206 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ఉంటుందని అంచనా. కాగా ఇది 2023-24లో దాదాపు వెయ్యి 132 LMT నుండి పెరిగింది. కంది, శనగ ఉత్పత్తి వరుసగా 35.11 లక్షల మెట్రిక్ టన్నులు, 115.35 లక్షల మెట్రిక్ టన్నులుగా అంచనా వేయబడింది. ప్రధాన వ్యవసాయ పంటలపై డేటాను విడుదల చేస్తూ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.

**NSD**

--------------------------------

**NORTHERN RAILWAY SPECIAL TRAINS**

హోలీ పండుగ సందర్భంగా రైల్వే ప్రయాణీకుల కోసం ఉత్తర రైల్వే 400 కి పైగా ప్రత్యేక రైళ్లను నడుపుతోంది. ప్రయాణికులకు సరైన సౌకర్యాలు కల్పించడానికి పూర్తి ఏర్పాట్లు చేసినట్లు ఉత్తర రైల్వే ప్రజా సంబంధాల అధికారి హిమాన్షు శేఖర్ ఉపాధ్యాయ్ తెలిపారు. న్యూఢిల్లీ, ఆనంద్ విహార్, హజ్రత్ నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లలో - ప్రయాణీకుల కోసం భద్రతా ఏర్పాట్లు, మినీ కంట్రోల్ రూమ్ లు, వెయిటింగ్ హాల్స్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైతే డిమాండ్ మేరకు ప్రత్యేక రైళ్లను కూడా నడుపుతామని ఉపాధ్యాయ్ చెప్పారు.

**బైట్ - HIMANSHU UPATHYAY-GNR MAIL**

రైలు ప్రయాణ టికెట్లు కలిగి ఉన్న ప్రయాణీకులకు మాత్రమే ప్లాట్‌ఫారమ్ ప్రవేశం అనుమతించబడుతుందని ఉపాధ్యాయ్ అన్నారు.

**NSD**

--------------------------------

**X - CYBER ATTACK**

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ X నిన్న రాత్రి పెద్ద సైబర్ దాడిని ఎదుర్కొంది. దీని ఫలితంగా అనేక అంతరాయాలు ఏర్పడ్డాయి. ఈ దాడి ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది వినియోగదారులను వారి హ్యాండిల్స్ ను యాక్సెస్ చేయకుండా నిరోధించింది. ఈ సైబర్ దాడి ప్రభావం - అమెరికా, బ్రిటన్ లలో చాలా ఎక్కువగా కనిపించింది. దీనిపై స్పందిస్తూ.. ఎలోన్ మస్క్ - X పై భారీ సైబర్ దాడి జరిగిందని ధృవీకరించారు. ఈ దాడి వెనుక - భారీ సమన్వయంతో కూడిన సమూహం లేదా ఒక దేశం ప్రమేయం ఉందని మస్క్ అనుమానం వ్యక్తం చేశారు.

**NSD**

--------------------------------

**MORN JAISHANKAR-ARMENIA FM**

వైద్య ఉత్పత్తుల నియంత్రణ రంగంలో సహకారానికి భారత్, అర్మేనియాతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. నిన్న ఢిల్లీలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్, అర్మేనియా విదేశాంగ మంత్రి అరారత్ మిర్జోయన్ ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఔషధ రంగంలో సహకార అన్వేషణకు డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించాలని ఇరు దేశాలు అంగీకరించాయి. రాజకీయ మార్పిడులు, వాణిజ్యం, ఆర్థిక, అనుసంధాన, విద్య, సాంస్కృతిక ప్రజల మధ్య సత్సంబంధాల వంటి రంగాలలో భారత్-అర్మేనియా దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం పై వారు సమీక్షించారు. సుష్మా స్వరాజ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ సర్వీస్, ఆర్మేనియా విదేశాంగ మంత్రిత్వ శాఖ డిప్లొమాటిక్ స్కూల్ మధ్య సహకారంపై కూడా రెండు దేశాలు ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి. చిరకాలంగా ఆర్మేనియాతో ఉన్న చారిత్రక సంబంధాలను బలోపేతం చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని డాక్టర్ జైశంకర్ ఈ సందర్భంగా అన్నారు. పరస్పరం ఆసక్తి ఉన్న ప్రాంతీయ, అంతర్జాతీయ విషయాలపై కూడా ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నారు.

**------బైట్ – జై శంకర్-----**

ఇలా ఉండగా తమ ద్వైపాక్షిక ఎజెండాలోని కీలక అంశాలపై ఫలవంతమైన చర్చ జరిగిందని అర్మేనియా విదేశాంగ మంత్రి మిర్జోయన్ అన్నారు. ఇవి రెండు దేశాల మధ్య సాధించిన గణనీయమైన పురోగతిని ప్రతిబింబిస్తాయని, భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుకునే మార్గాలను అన్వేషిస్తాయని అన్నారు.

**NSD**

--------------------------------

**DELHI FIRE**

ఢిల్లీలో ఆనంద్ విహార్‌లోని ఒక మురికివాడలో ఈ తెల్లవారుజామున జరిగిన అగ్నిప్రమాదంలో ముగ్గురు మరణించగా, ఒకరు గాయపడ్డారు. ఈ సంఘటన తెల్లవారుజామున 2 గంటల 15 నిమిషాలకు జరిగింది. తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న టెంట్‌లో మంటలు చెలరేగడంతో అందులోని కార్మికులు మృతి చెందారు. అగ్నిమాపక దళాలు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

**NSD**

--------------------------------

**TENNIS- INIDAN WELLS OPEN**

అమెరికాలోని కాలిఫోర్నియాలో జరుగుతున్న ఇండియన్ వెల్స్ ఓపెన్ టెన్నిస్‌లో భారతదేశానికి చెందిన యుకీ భాంబ్రీ అతని సహచరుడు స్వీడన్‌కు చెందిన ఆండ్రీ గోరాన్సన్ పురుషుల డబుల్స్ ప్రీ-క్వార్టర్ ఫైనల్స్ కు చేరుకున్నారు.

**NSD**

--------------------------------

**ఎండ్ ...**

ఆకాశవాణి జాతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 05 నిమిషాలకు వినవచ్చు.

-------------------